
నవభూమి
www.navabhoomi.in
6 | విజయవాడ
ఆదివారం
31 : ఆగస్టు : 2025



## తెలుగు వెలగాలి,తెలుగు భాష వర్ధిల్లాల్లి : బాపట్ల ఆర్డిఓ పి.గ్లోరియా

**బాపట్ల - నవభూమి :** తెలుగు వెలగాలి,తెలుగు భాష వర్ధిల్లాల్లి,తెలుగు భాషా ఉద్యమ కర్త గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా వికాసానికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ బాపట్ల ఆర్డిఓ పి.గ్లోరియా తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.శుక్రవారం ఫోరమ్ ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మోదుగుల శ్రీరామ్ రెడ్డి డిగ్రీ కళాశాల విద్యార్థులు తెలుగు తల్లి గీతాన్ని ఆలపించారు.తొలుత తెలుగు తల్లి విగ్రహానికి,గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి ఆమెతో కలసి తాసిల్దార్ షేక్ షలీమా,మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గ్లోరియా మాట్లాడుతూ ప్రపంచలోని భాషలు అన్నింట్లో కెల్లా తెలుగు అత్యంత మధురమైనదని ఆమె అన్నారు.తెలుగు కవి గిడుగు వెంకట రామమూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామని,తెలుగులోనే మాట్లాడదాం భావితరాలకు ఆయనను స్ఫూర్తిగా తీసుకుని,దానిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని,తెలుగు భాష తియ్యదనాన్ని అందించాలని కోరారు.తాసిల్దార్ షేక్ షలీమా మాట్లాడుతూ బాపట్లకు చెందిన ఎందరో కవులు తెలుగు భాషను సుసంపన్నం చేశారని చెప్పారు.తెలుగు అజంతా భాష అని,దానికి ఏ భాష సాటి రాదని ఆమె వివరించారు.తెలుగు భాషకు బాపట్ల పురిటిగడ్డగా అలరారుతోందని తెలిపారు.మాతృభాషను పరిరక్షించు కోపోతే,జాతికి మనుగడ ఉండదని ఆమె పేర్కొన్నారు.మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి ప్రసంగిస్తూ విద్యార్థులందరూ తెలుగును ఆదరించి,బాపట్ల ఖ్యాతిని నిలబెట్టాలని కోరారు.తెలుగు లిపి,తెలుగు పద్యం బాపట్లలోనే పురుడు పోసుకోవడం మనందరికీ గర్వకారణం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు,మున్సిపల్ డిఈ కృష్ణారెడ్డి,చిత్రకారుడు జీవి,కళాశాల అధ్యాపకుడు హనుమాన్ నాయకులు కర్పూరపు రామారావు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిఎస్‌డబ్ల్యుఎస్ అంశాల పెండింగ్‌ను త్వరితగతిన పూర్తి చేయాలి





**అనంతపురం,ఆగస్టు 30 నవభూమి:** జి.ఎస్.డబ్ల్యు.ఎస్ అంశాల పెండింగ్ ను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జి.ఎస్.డబ్ల్యు.ఎస్, తదితర అంశాలపై ఎంపీడీవోలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాలు (జి.ఎస్.డబ్ల్యు.ఎస్) అంశాలలో భాగంగా కౌశలం సర్వేకి సంబంధించి జిల్లాకు 1,14,145 మంది సర్వే చేపట్టాలని లక్ష్యం కేటాయించగా, ఇప్పటివరకు 44,292 మంది సర్వే పూర్తి చేయగా, ఇంకా పెండింగ్ ఉన్న 69,853 మంది సర్వేని రోజుకు 10,000 చొప్పున లక్ష్యం నిర్దేశించుకుని వేగవంతంగా చేపట్టాలన్నారు. తల్లికి వందనం పేమెంట్ పెయిల్యూర్ రిపోర్ట్ కి సంబంధించి పెండింగ్ ఉన్న ఆధార్ మ్యాపింగ్ ను పూర్తి చేయాలన్నారు. తల్లికి వందనం సంబంధించి మదర్, చైల్డ్ ఈకేవైసీ పెండింగ్ ను, గ్రీవెన్స్ పెండింగ్ ను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. మన మిత్ర క్యాంపెయిన్ లో హౌస్ హోల్డ్ పెండింగ్ కు సంబంధించి రోజువారి పురోగతిని మరింత పెంచాలన్నారు. సిటిజన్స్ ఈ కేవైసీ రిపోర్ట్, ఆధార్ సీడింగ్ ఫర్ వాహన్ డేటా, ఏపీ సేవా సర్వీసెస్ చార్జెస్ పెండింగ్ ను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ పూర్తిగా నమోదయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జి.ఎస్.డబ్ల్యు.ఎస్ కోఆర్డినేటర్ ధనుంజయ్, ఈ డిస్ట్రిక్ మేనేజర్, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు చెప్పిన హామీలు ఏ ఒక్కటి పూర్తిగా నెరవేర్చలేదు

### జగన్మోహన్ రెడ్డి కుటుంబం ఉన్నంతకాలం భయం అనేది తెలియదు

### వైయస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల



**అనంతపురం ఆగస్టు 30 నవభూమి బ్యూరో:** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకున్న ప్రతి ఒక్కరూ ఒకసారి కలిశారంటే విడిపోవడం అనేది జరగదు అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళ అధికార ప్రతినిధి ఆరే శ్యామల శ్యామల అన్నారు.ఎంతమంది కలిసి ఆ కుటుంబాన్ని బద్నాం చేయాలని చూసిన అందరం ఐక్యమత్యంతోనే సమాధానం చెప్పాలన్నారు.గత ఐదేళ్లు ఆంధ్ర రాష్ట్రం ఎలా ఉంది అని చూసాము.. ఈ కూటమి ప్రభుత్వ 15 నెలల పాలన ఎలా ఉందో చూస్తున్నాం ఇంత త్వరగా ప్రజా వ్యతిరేకత వచ్చిందంటే అది కూటమి ప్రభుత్వానికే సాధ్యం అని అన్నారు.ఒక్కడిని ఎదురుకోలేక ముగ్గురు కలిసి పోటీ చేసి అధికారంలోకి వచ్చిన కానీ హామీలు నిలబెట్టుకోలేకపోయారని అన్నారు..దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసింది కాకుండా ఇప్పుడు మా వల్ల కావడం లేదు అని అంటున్నారు అన్నారు.మాటలు చెప్పినంత సులువు కాదు సంక్షేమ పథకాలు అమలు చేయడం చెప్పినది చేసేది అది ఒక్క జగన్మోహన్ రెడ్డి కే సాధ్యం అన్నారు.జగన్మోహన్ రెడ్డి కుటుంబంలో ఉన్నంతకాలం భయం అనేది తెలియదు అని అన్నారు.కొంతమంది చాలా మాటలు మాట్లాడారు. ఎందుకు జాయిన్ అయ్యావు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో అనేసి కానీ ప్రజల పక్షాన నిలబడే ప్రజా నాయకుడు జగన్ ఆయనవెంట నిలబడాల్సిన అవసరం మనందరికీ ఉంది అని గుర్తుచేసారు.రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలి అంటే మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు, అందుకు గత 5 సంవత్సరాలలో చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ ఈ మూడు సంవత్సరాలు కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజలకు తెలిసేలా చేయాలన్నారు. ప్రకాశం జిల్లా జంగం గుట్ల గ్రామంలో వినాయక చవితి పండుగ సందర్భంగా ఆ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల పాల్గొని ప్రసంగించారు.

## ప్రభుత్వ ఆక్వా ల్యాబ్‌ను సద్వినియోగం చేసుకోండి

**దెందులూరు ఆగస్టు 30 నవభూమి :** రైతులు తప్పనిసరిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆక్వా ల్యాబ్ ను రొయ్యల చేపల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏలూరు ఆక్వా ల్యాబ్ మత్స్యక అధికారి ఎం భవిత అన్నారు. శనివారం ఏలూరులోని మత్స్యశాఖ కార్యాలయం వద్ద ఆక్వా ల్యాబ్ అధికారిని భవిత మాట్లాడుతూ చేపలు రొయ్య రైతులు తప్పనిసరిగా నీరు ,మట్టి,మేత వీ సీ ఆర్ టెస్టులను మేత పరీక్షలను నిర్వహించాలని అతి తక్కువ ధరకు మైక్రో బయాలజీ టెస్ట్ లు మేత పరీక్షలు, నీరు పరీక్షలు మట్టి పరీక్షలు చేయించుకోవడం ద్వారా చేపలకు ఎంత మేత వేయాలి ఎలాంటి ప్రోటీన్స్ అవసరం ఎంత వాడాలని అనే దానిపై రైతులకు స్పష్టత వస్తుందని ప్రతి ఒక్కరు ఏలూరు ఆక్వా ల్యాబ్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎం భవిత తెలిపారు



# జోహార్లు పల్లె ఉమా అక్క మీకు జోహార్లు

- మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి పల్లె ఉమకు ఘన నివాళులు
- వర్ధంతి సందర్భంగా జనసంద్రంగా మారిన పల్లె వ్యవసాయ క్షేత్రం
- పెద్ద ఎత్తున రక్తదానం, అన్నదానం ,వస్త్ర దానం వంటి పలు సేవా కార్యక్రమాలు









**అనంతపురం ఆగస్టు 30 నవభూమి బ్యూరో:**మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి దివంగత పల్లె ఉమా 7వ వర్ధంతి అత్యంత వైభవంగా నిర్వహించారు. రాప్తాడు మండలం ప్రసన్నాయన పల్లి సమీపంలోని పల్లె వ్యవసాయ క్షేత్రంలో తీసే పల్లె ఘాటు వద్ద మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పీ వి కేకే ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి కుటుంబ సభ్యులు వియాన్ , వన్యా , మాజీ మంత్రి వియ్యంకులు కేరళ మాజీ డిజిపి శంకర్ రెడ్డి ఆయన సతీమణి సౌభాగ్య రాణి,పల్లె కుటుంబ సభ్యులు ,బంధువులు మిత్రులు హాజరై ఘనంగా నివాళులర్పించారు. పల్లె ఉమా వర్ధంతి సందర్భంగా అనంతపురం,సత్యసాయి ఉమ్మడి జిల్లాల నుంచి ప్రముఖులు, ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు ,అమిలినేని సురేంద్రబాబు,ఎంపీ పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, నగర మాజీ మేయర్ స్వరూప డిప్యూటీ మేయర్ గంపన్న ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి ,డిసిఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్, జిల్లా గ్రంథాలయ సంస్థల మాజీ చైర్మన్ గౌస్ మొద్దీన్, సింగల్ విండో అధ్యక్షులు సావినీటి సంఘం అధ్యక్షులు, పుట్టపర్తి నియోజవర్గ టీడీపీ ,బీజేపీ ,జన సేన,కాంగ్రెస్ ,వైసీపీ , బీఎస్పీ పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ఆకట్టుకున్న పల్లె ఉమా చిత్ర ప్రదర్శన:పల్లె ఉమా వర్ధంతి సందర్భంగా పల్లె వ్యవసాయ క్షేత్రంలో పల్లె కుటుంబం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పల్లె ఉమా జీవిత చరిత్రకు సంబంధించిన ఫోటో ప్రదర్శనను ఏర్పాటు చేశారు. అక్కడికి విచ్చేసిన ప్రతి ఒక్కరిని ఈ ఫోటో ప్రదర్శన ఎంతో ఆకట్టుకుంది.భారీ ఎత్తున రక్తదాన శిబిరం.పల్లె ఉమా వర్ధంతి సందర్భంగా మల్లె వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పుట్టపర్తి నియోజకవర్గం నుంచి టిడిపి శ్రేణులు పల్లె అభిమానులు సప్తగిరి ,బాలాజీ ,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల విద్యా సంస్థల నుంచి విద్యార్థులు ,సిబ్బంది , మరియు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వ్యక్తిగత సిబ్బంది మోపురి సురేష్ మంజునాథ్ రెడ్డి హర్షద్ భాష,త్రిలోక్ , టీడీపీ నాయకులు రమేష్ , బుట్టి నాగభూషణం, మహేశ్వర్ రెడ్డి,ప్రసాద్ రెడ్డి, సురేష్ తో పాటు పలువురు అభిమానులు రక్తదానం చేశారు.సిబ్బందికి కార్మికులకు పెద్ద ఎత్తున వస్త్ర దానం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి పల్లె ఉమా 7వ వర్ధంతి సందర్భంగా పల్లె ఉమా ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీబాలాజీ విద్యాసంస్థలు, శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ సిబ్బందికి , పివి కేకే ఇంజనీరింగ్ కళాశాలల సిబ్బందికి కళాశాలల నిర్మాణ కార్మికులకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కళాశాలల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి చేతుల మీదుగా వస్త్ర దానం చేశారు.పెద్ద ఎత్తున అన్నదానం:పల్లె ఉమా ఏడవ వర్ధంతి సందర్భంగా అనంతపురం సత్యసాయి ఉమ్మడి జిల్లాల నుంచి తరలివచ్చిన ప్రజలకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జగదీష్ కాటమయ్య, వేమయ్య యాదవ్ జాఫర్ , నారాయణస్వామి, కేశవరెడ్డి శ్రీరాములు సిపిఎం పెద్దిరెడ్డి, రాభూపాల్ ,నాగేంద్ర ,అనంతపురం నగర ప్రముఖ వైద్యులు సుధీంద్ర, రామ్మోహన్ , రాంప్రసాద్ ,ఏపీపిఎస్ఎస్సి మాజీ చైర్మన్ వెంకట్రాం రెడ్డి, వైస్ చాన్సలర్లు హుసేన్ రెడ్డి, జేఎన్టీయూ రిజిస్టర్ కృష్ణయ్య, ఎస్ కే ,జేఎన్టీయూ ప్రొఫెసర్లు, తదితరులు పాల్గొన్నారు.దిగ్విజయంగా సేవా కార్యక్రమాలు నిర్వహించిన పీవీకేకే విద్యా సంస్థల ప్రిన్సిపాల్స్, సిబ్బంది పల్లె ఉమా వర్ధంతి సందర్భంగా పీవీ కేకే విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్ ఆధ్వర్యంలో సిబ్బంది పలు సేవా కార్యక్రమాలు అత్యంత దిగ్విజయంగా నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ వైభవ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. విఐపి ల ఆహ్వానం భోజనం ఏర్పాట్లను కళాశాలల ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి,అనురాగ్ ,ప్రిన్సిపాల్స్ సుబ్బారావు, మన్మథేశ్వర్ రెడ్డి ,సంతోష్ కుమార్ రెడ్డి , మనోహర్ రెడ్డి ,బండి రమేష్ బాబు, ధనుంజయ రెడ్డి, శర్మ, రాఘవేంద్ర, ప్రకాష్, డిగ్రీకళాశాల రమణ, పలువురు అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### అధునాతన టెక్నాలజీతో రూపొందించిన

## కంటైనర్ సబ్ స్టేషన్‌తో ఎన్నో లాభాలు



**నెల్లూరు,ఆగస్టు 30,(నవభూమి)::** అధునాతన టెక్నాలజీతో రూపొందించిన కంటైనర్ సబ్ స్టేషన్ తో ఎన్నో లాభాలు ఉన్నాయని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు.నెల్లూరు నడిబొడ్డున ఉన్న గాంధీ బొమ్మ సెంటర్, పొగతోట,ట్రంకురోడ్డు, తదితర ప్రాంతాలలో విద్యుత్ హెచ్చుతగ్గులు నిరోధించడానికి కంటైనర్ సబ్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి నారాయణ,నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పాల్గొని.. విద్యుత్ శాఖ అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.నెల్లూరు నగరంలోని 46వ డివిజన్ గాంధీ బొమ్మ వద్ద ఉన్న స్వతంత్ర పార్కులో నాలుగు కోట్ల 20లక్షల రూపాయల వ్యయంతో ఏపీ ఎస్పీడీసీఎల్ సౌజన్యంతో కంటైనర్ సబ్ స్టేషన్ ను ఏర్పాటు చేశారు. కంటైనర్ విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రికి విద్యుత్ శాఖ అధికారులు, టిడిపి శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ నెల్లూరులో తొలిసారిగా కంటైనర్ సబ్ స్టేషన్ చేయడం జరిగిందన్నారు.ఇది పూర్తిగా రిమోట్ ఆధారిత సబ్ స్టేషన్ అని తెలిపారు.మామూలుగా విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు సుమారుగా ఐదు నుంచి పది ఎకరాల వరకు స్థలము అవసరం ఉంటుందని,అయితే సాంకేతికతను ఉపయోగించి అతి తక్కువ స్థలంలో కంటైనర్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.కంటైనర్ సబ్ స్టేషన్ కేవలం నాలుగు లేదా ఐదు సెంట్లు స్థలంలో రూపకల్పన చేయడం జరిగిందని తెలిపారు.సుమారు కిలోమీటర్ పరిధిలో విద్యుత్ హెచ్చుతగ్గులు లేకుండా నిరంతర విద్యుత్తును అందించే విధంగా ఉపయోగపడుతుందన్నారు. సబ్ స్టేషన్ ద్వారా దాదాపు 5000 మంది వినియోగదారులకు ఉపయోగం కలుగునుందని మంత్రి నారాయణ తెలియజేశారు.అనంతరం నూడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడారుఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్,నూడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ ,46వ డివిజన్ ప్రెసిడెంట్ కోకు మహేందర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ సత్యనాగేశ్వర రావు,కో క్లస్టర్ అజయ్.ఏపీ ఎస్పీడీసీఎల్ సూపరిండెంట్ ఇంజనీర్ విజయం,టిడిపి ముఖ్య నేతలు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

### ప్లానింగ్ షార్ట్ ఫాల్స్ క్లియర్ చేసి

## నిర్మాణాలకు అనుమతించండి

**నెల్లూరు,ఆగస్టు 30,(నవభూమి)::**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తూ నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో నూతన భవన నిర్మాణాల అనుమతుల మంజూరు ప్రక్రియను సులభతరం చేయాలని వార్డ్ సచివాలయ ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ కార్యదర్శులకు డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ విద్యుల్లత సూచించారు. నెల్లూరు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం, నుడా సంస్థలతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో అనధికార,అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటి యజమానులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.నూతన భవన నిర్మాణాలకు సంబంధించి,ప్లాన్ అనుమతుల గురించి వార్డు పరిధిలో భవన యజమానులకు అవగాహన కల్పించి ప్రతీ నిర్మాణం అనుమతులు మేరకు జరిగేలా పర్యవేక్షించాలని సూచించారు.లాగిన్ లలో ఏలాంటి ఫైళ్లు పెండింగ్లో ఉంచుకోకుండా షార్ట్ ఫాల్స్ అన్నిటినీ క్లియర్ చేసేందుకు సంబంధిత నిర్మాణదారులతో సంప్రదించి అనుమతుల మంజూరు ప్రక్రియను సులభతరం చేయాలని సూచించారు. సంబంధిత షార్ట్ ఫాల్స్ ను ఉన్నతాధికారులకు తెలియజేసి వేగవంతంగా క్లియర్ చేయించాలని తెలిపారు.అనధికార లేఔట్లను గుర్తించి వాటి యజమానులకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. అనంతరం కమిషనర్ వై.ఓ నందన్ మాట్లాడుతూ వార్డు సచివాలయ ప్లానింగ్ %ఉ% రెగ్యులైజేషన్ కార్యదర్శులు ఇప్పటివరకు వార్డుల పరిధిలో అక్రమ నిర్మాణాలపై జారీ చేసిన నోటీసులు,ఛార్జ్ షీట్ల వివరాలు, కనబర్చిన పురోగతిని నివేదించాలని సూచించారు.ప్రతిరోజు క్రమం తప్పకుండా సచివాలయ పరిధిలో పర్యటించి నూతన నిర్మాణాలను గుర్తించాలని, అదేవిధంగా రోడ్లపై ఉన్న ఆక్రమణలు, రోడ్డు మార్జిన్ దాటిన షాపుల బోర్డులు, ఫ్లెక్సీలు ఇతర అనధికార ప్రకటనలను తొలగించాలని కమిషనర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ డైరెక్టర్ , డిప్యూటీ డైరెక్టర్,వరప్రసాద్,శ్రీనివాసులు,సిపి హిమబిందు,ఏసిపిలు,టిపివోలు, టిపిబిఓలు, నుడా అధికారులు,వార్డ్ ప్లానింగ్ కార్యదర్శులు,సిబ్బంది పాల్గొన్నారు.



## జూట్, కాటన్ బ్యాగుల వాడకమే ప్రతి ఒక్కరి బాధ్యత: డా. ఫణీంద్రబాబు



**అద్దంకి,ఆగస్టు 30 (నవభూమి):** అద్దంకి ఎస్వి ఫంక్షన్ హాల్‌లో శృతిలయ ఓణీ వేడుక సందర్భంగా అతిథులకు 1000 జ్యూట్ సంచులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చదలవాడ పనింద్రబాబు మాట్లాడుతూ, శుభకార్యాలు గానీ, రోజువారీ జీవితంలో గానీ ప్లాస్టిక్‌కు బదులుగా పర్యావరణ హితమైన బ్యాగులను వాడాలని సూచించారు.రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి, యోగా గురువు సిహెచ్ శేషారెడ్డి మాట్లాడుతూ, “మన వంతు బాధ్యత మరిచిపోతే ప్లాస్టిక్ భూతం మానవాళిని కబళిస్తుంది” అని హెచ్చరించారు.కార్యక్రమంలో అడ్వకేట్ చదలవాడ గృహలక్ష్మి, మన్నం త్రిమూర్తులు, కావూరి రఘుచంద్, వీరవల్లి సుబ్బారావు రుద్రయ్య, ఆర్కే ట్రావెల్స్ రామకృష్ణ, లేవి ప్రసాద్, షేక్ మహమ్మద్ రఫీ, గోవాడ శ్రీకాంత్, చేబ్రోలు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లాలో ‘విడుదల’ సినిమాను తలపించిన పోలీసుల అరాచకం




**అనంతపురం ఆగస్టు 30 నవభూమి:** బుక్కరాయ సముద్రం మండలం చెన్నంపల్లి ఎస్సీ కాలనీ లో వీధి రౌడిల్లా ప్రవర్తించిన పోలీసులు.హరీష్ కుమార్ అనే దళిత యువకున్ని ఇంట్లోంచి బలవంతంగా లాక్కొచ్చి కింద పడేసి బూటు కాళ్ళతో తన్నుతూ..కట్టెలతో (లాఠీలు కాదు) చితకబాదిన ఎస్సై, కానిస్టేబుళ్లు.వారంతా రెక్కాడితే గానీ డొక్కాడని దళితులు. కూలీ నాలి చేసుకుని బతికే జనం. అలాంటి వారిపై పోలీసులు వీధి రౌడిల్లా ప్రవర్తించిన తీరు అమానుషం.ఈ ఘటనపై గ్రామంలో ఎలాంటి విచారణ లేకుండానే హరీష్ అనే దళిత యువకుడు ఎస్సై కాలర్ పట్టుకున్నాడని నిరాధారమైన ఆరోపణ చేస్తూ జిల్లా ఎస్పీ ప్రకటన విడుదల చేయడం ఏమైనా న్యాయంగా ఉందా..?పోలీసులు దౌర్జన్యం, దాడి చేస్తున్న దృశ్యాలు, రక్త గాయాలు కనపడుతున్నా.. పోలీసులు ఎవరిపైనా చేయి చేసుకోలేదని ప్రకటించడం మీకు సబబుగా అనిపించిందా ఎస్పీ...ఏదైనా సమస్య వస్తే..ప్రజలు పోలీసుల దగ్గరకు వెళ్లి చెప్పుకుంటారు..అదే పోలీసులు..వీధి రౌడీల్లా మారి అమాయక దళిత ప్రజల ఇళ్లలోకి దూరి..దళితులను బయటకు లాక్కొచ్చి కొట్టడం..విడిచి పెట్టాలని కాళ్లు పట్టుకుని వేసుకున్నా..కనికరించక వారిని కులం పేరుతో దూషిస్తూ పోలీసులు దళితులపై దాడులు చేయడం..మీకు న్యాయంగా అనిపిస్తోందా ఎస్పీ ..శింగనమల ఎస్సీ నియోజకవర్గంలో దళితులపై జరిగిన ఈ అమానుష ఘటనపై ఎస్సీ మహిళ హెూం మంత్రి , ఎస్సి ఎమ్మెల్యే బండారు శ్రావణి తమకు న్యాయం చేయాలని బాధిత దళితులు వేడుకుంటున్నారు

## గణనాథుడు సన్నిధిలో సొసైటీ చైర్మన్ పర్సన్ ఉమేష్‌కి సత్కారం



**ఉప్పలగుప్తం (నవభూమి):** ఉప్పలగుప్తం గ్రామపంచాయతీ పరిధికామరాజుపేటలో వరసిద్ధి వినాయక 11వ మహెూత్సవం సందర్భంగా అదే గ్రామానికి చెందిన ధోనిపాటి కృష్ణమూర్తి కుమారుడు సూర్యనారాయణ సీతామాలక్ష్మి ఆధ్వర్యంలో భారీ అన్నదానం జరిగింది అనంతరం ఉప్పలగుప్తం సొసైటీ అధ్యక్షులు చిక్కం ఉమామహేశ్వరరావు కృష్ణమూర్తి కుమారుడు సూర్యనారాయణ సమకూర్చిన గ్రామ పెద్దలు కూటమి నాయకులు ఆధ్వర్యంలో చైర్మన్ ఉమామహేశ్వరరావు కిచిరు సత్కారం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన గ్రామ కమిటీ అధ్యక్షుడు చిక్కం వెంకటకృష్ణ, ఎంపీటీసీ తాళ్ల లక్ష్మీ నరసమ్మ, వార్డు సభ్యులు ధోనిపాటి వెంకట రామకృష్ణ,పెద్దబ్బులు రవణం మధు, నాగులపల్లి పాపయ్య రాజు, నీటి సంఘం డైరెక్టర్ బిక్కనఏసు, నిమ్మకాయల లక్ష్మణరావు, బద్రి సుబ్బారావు, చిక్కం చిన్ని, సలాది శ్రీనివాసరావు, సలాది తాతారావు, కోడి శివ, చిక్కం బన్ను, గ్రామ ప్రెసిడెంట్ నామాడి నాగేశ్వరరావు, విద్య కమిటీ చైర్మన్ జనిపల్లి ప్రవీణ్, తాళ్ల శ్రీనివాసరావు, వర్షిద్ధి వినాయక ఉత్సవకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు





నవభూమి
www.navabhoomi.in
7 విజయవాడ
ఆదివారం
31 । ఆగస్టు । 2025

# అనధికార భవన నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించాం



**నెల్లూరు,ఆగస్టు 30,(నవభూమి)::** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో అనధికార,అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని, తప్పనిసరిగా తొలగించి వేస్తామని మేయర్ స్రవంతిజయవర్ధన్ హెచ్చరించారు. నెల్లూరు నగరంలోని ట్రంకు రోడ్డు లోని కనక మహల్ ప్రాంతంలో నెల్లూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా నూతనంగా నిర్మిస్తున్న అనధికార కట్టడాన్ని మేయర్ గుర్తించి,నిర్మాణ జరుగుతున్న ప్రాంతాన్ని అధికారులతో కలిసి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పట్టణ ప్రణాళిక విభాగం నిర్దేశించిన అనుమతుల మేరకే నిర్మాణాలను చేపట్టాలని, అనుమతులను మించి అక్రమంగా చేపట్టే నిర్మాణాలను తప్పనిసరిగా కూల్చివేస్తామని హెచ్చరించారు. అనంతరం నిర్మాణం జరుగుతున్న భవన ప్రాంగణాన్ని పరిశీలించి అనుమతులు లేకుండా జరుగుతున్న నిర్మాణాన్ని పూర్తిగా తొలగించాలని అధికారులను మేయర్ ఆదేశించారు. పేద ప్రజలు చిన్నపాటి గుడిసెలను నిర్మిస్తుంటే జెసిబి లతో రాత్రికి రాత్రి తొలగించే అధికారులకు పట్టణం నడిబొడ్డున చేపట్టిన ఇంతటి భారీ అక్రమ నిర్మాణం కనిపించలేదా అని మేయర్ ప్రశ్నించారు. నిర్మాణాన్ని పిల్లర్ల దశలోనే తొలగించకుండా ఎందుకు ఇంత సమయం తీసుకున్నారు అని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక విభాగం ఏసీపీ రఘునాథ్,వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథుని వేడుకలు







**దెందులూరు ఆగస్టు 30 నవభూమి:** ఏలూరు స్థానిక ఆదివారపు పేట ఆంధ్ర రత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య కొన్నత పాఠశాల ఎదురుగా తుంపాల సత్యనారాయణ బ్రదర్స్ మరియు కమిటీ సభ్యుల సంయుక్త ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గణనాథుని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొని పిండి వంటలతో వండి ఉండ్రాళ్ళు,హోరది,పులిహోర,క్షీరన్నం,చక్కెర పొంగలి,అరటిపళ్ళు, కొబ్బరి కాయలు, పువ్వులు, పసుపు, కుంకుములతో మండపాలకు విచ్చేసి మొక్కులను చెల్లించుకున్నారు. అర్చకులు విచ్చేసిన భక్తుల వారి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ,ప్రసాదాలను వితరణ చేశారు. మండపానికి అరటి పిలకలు,పచ్చని మామిడి తోరణాలతో,జెండాలతో వివిధ రకముల పుష్పాలతో మండపాన్ని సుందరంగా అలంకరణ చేయడం అందరికీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీ షిరిడి సాయి ప్రేమ్ మందిర్ సాయి మహిళా భక్తుల ఆధ్వర్యంలో గణనాథుని సంకీర్తనలు,కోలాట నృత్య ప్రదర్శన నిర్వహించారు.

## తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేకుండా నిరంతరం పర్యవేక్షించండి

### సచివాలయ కార్యదర్శులను ఆదేశించిన కమిషనర్



**నెల్లూరు,ఆగస్టు 30,(నవభూమి)::** నెల్లూరు నగరంలోని 34వ డివిజన్ పరిధిలో తాగునీటి సరఫరా లో ఎలాంటి అంతరాయాలు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ ఆదేశించారు. నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై ఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 34 డివిజన్ జెవిఆర్ కాలనీ ప్రాంతంలో శనివారం పర్యటించారు. తాగునీరు డ్రైనేజీ కాలువలతో కలిసి కలుషితం కాకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆస్తి పన్నులతో పాటు తాగునీటి కొళాయి పనులను విధిగా వసూలు చేయాలని వార్డు సచివాలయ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. నగరపాలక సంస్థ చెందిన ఖాళీ స్థలాలు ఆక్రమణలకు గురి కాకుండా నిరంతరం పర్యవేక్షించాలని,స్థలాలలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అదేవిధంగా అపరిశుభ్రంగా ఉన్న ప్రైవేటు వ్యక్తుల స్థలాలను గుర్తించి వారికి నోటీసులు జారీ చేయమని ఆదేశించారు. డ్రైన్ కాలువల పూడికతీత,సిల్ట్ తొలగింపు,జంగల్ క్లియరెన్స్ వంటి పనులను నిరంతరం డివిజన్ పరిధిలో చేపట్టాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. అనుమతులు లేని నిర్మాణాలు, అక్రమ కట్టడాలను గుర్తించి తొలిదశలోనే వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ జివిఎస్ రాజు జన్మదిన వేడుకలు

**దెందులూరు ఆగస్టు 30 నవభూమి :** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల ఏబీఎన్ ఆంధ్రజ్యోతి జిల్లా బ్యూరో, ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పూర్వ అధ్యక్షులు, జీవీఎస్ఎన్ రాజు జన్మదిన వేడుకలు పలువురు జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఏలూరు స్థానిక ఆంధ్రజ్యోతి కార్యాలయంలో ఉభయ గోదావరి జిల్లాల బ్యూరో ఇంచార్జ్ జి వి ఎస్ ఎన్ రాజు వారి జన్మదిన వేడుకలను ఆంధ్రజ్యోతి సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా సోషల్ సర్వీస్ గొంతిన రామకృష్ణ పాల్గొని రాజు గారిని పూలదండలతో,దుశాల్వాతో ఘనంగా సత్కరించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి,మిఠాయిలను అందరికీ తినిపించారు. జర్నలిస్ట్ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





# జూన్ 2026 నాటికి నెల్లూరులో డ్రైన్లు అన్ని పూర్తి చేస్తాం



**నెల్లూరు,ఆగస్టు 30,(నవభూమి)::** నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 15వ డివిజన్లో రౌండ్ తూము వద్ద రోడ్డు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పాల్గొని.. నెల్లూరు నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డితో కలిసి రౌండ్ తూము వద్ద రోడ్డు ను లాంఛనంగా ప్రారంభించారు. డివిజన్ కి విచ్చేసిన మంత్రికి స్థానిక ప్రజలు, టిడిపి శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 45వ డివిజన్ నుంచి 15,16వ డివిజన్లకు రాకపోకలు సాగించేందుకు అనువుగా రౌండ్ తూము వద్ద రోడ్డును ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. ఇక్కడ రౌండ్ తూము నిర్మించాలని 2014 -19 టిడిపి హాయంలోనే ప్రతిపాదనలు చేసామన్నారు. అయితే ఆ తర్వాత వచ్చిన గత ప్రభుత్వం కేవలం టిడిపి హాయాంలో చేపట్టిన పనులను నిలుపుదల చేయాలని.. మా మీద కక్షతో రౌండ్ తూము వద్ద పనులను ఆపేసారని మండిపడ్డారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక తిరిగి రౌండ్ తూము వద్ద పనులను ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. తద్వారా 15, 16 డివిజన్ల ప్రజలు 45వ డివిజన్ లోకి వచ్చేందుకు రాకపోకలకు అనువుగా ఉంటుందని తెలిపారు. పరిపాలన అంటే ప్రజల అవసరాలను తెలుసుకొని సేవ చేయడమేనని మంత్రి హితబోధ చేశారు. టిడిపి హయాంలో చేపట్టిన పనులన్నీ మూసేశారని, అభివృద్ధి పనులన్నీ ఆపేసారని మంత్రి మండిపడ్డారు. ప్రస్తుతం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం హాయాంలో నగరంలో సుపరిపాలన కొనసాగుతుందన్నారు. ఆరు మదర్ వాటర్ ప్లాంట్ ద్వారా ఆరు లక్షల లీటర్ల నీటిని త్వరలో ప్రజల ఇంటికి అందించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా నగరంలో మరికొన్ని బ్రిడ్జిల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పలు ప్రాంతాల్లో రైల్వే ట్రాక్ ల వద్ద కూడా అండర్ పాస్ బ్రిడ్జిల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం నిర్వాహకం వల్ల ఖజానా ఖాళీ చేసి 10 లక్షల కోట్ల మేర అప్పులు చేసి వెళ్లిపోయారని మంత్రి మండిపడ్డారు ప్రస్తుతం ప్రజలు కట్టే పనులన్నీ ఆ అప్పులు తీర్చడానికి కూడా సరిపోవడం లేదన్నారు. అయినప్పటికీ విజనరి నేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వ్యూహాత్మక పరిపాలనతో రాష్ట్రం పురోభివృద్ధి చెందుతుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. నెల్లూరు నగరంలో జూన్ 2026 నాటికి డ్రైన్స్ పనులన్నీ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు కాస్తంత సమయం ఇస్తే అన్నీ చేసి చూపిస్తామని మంత్రి నారాయణ భరోసా ఇచ్చారు. అనంతరం నూడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, నూడ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ,మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి,15వ డివిజన్ కార్పొరేటర్ గణేశం సుజాత వెంకటేశ్వర రెడ్డి,15 ప్రెసెండిట్ చౌదరి,16 డివిజన్ కార్పొరేటర్ వేనాటి శ్రీకాంత్ రెడ్డి, అధ్యక్షుడు సాయి,క్లస్టర్ ఇంచార్జిలు,పాల్గొన్నారు.

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తప్పవు

◆ డిఎంహెచ్ఓ డా. ఈ.బి.దేవి హెచ్చరిక



**అనంతపురం ఆగస్టు30 నవభూమి:** జిల్లాలో ఉన్న స్కానింగ్ సెంటర్లలో ఎక్కడైనా గర్భస్థ పిండలింగ నిర్ధారణ చేసినట్లు ఆరోపణ వచ్చి రుజువైతే గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టరీత్య కఠిన చర్యలు తప్పవనిజిల్లావైద్య ఆరోగ్యశాఖ అధికారిణీ డా. ఈ.బి. దేవి హెచ్చరించారు. ఉదయంజిల్లావైద్యఆరోగ్యశాఖకార్యాలయంలోనితన చాంబర్ లో జిల్లా స్థాయి గర్భస్థ పిండలింగ నిర్ధారణ కమిటీ సమావేశం డిఎంహెచ్ ఓ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఎం అండ్ హెచ్ ఓ జిల్లాలో జరుగుతున్న భ్రూణహత్యల గురించి ఆరాదీశారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రులు, ల్యాబ్ లు ,డయాగ్నెట్టిక్ సెంటర్ లు అనుమతి లేకుండా నడుపుతుంటే వాటిపై ప్రభుత్వ నిబంధన మేరకు చట్టరీత్యాచర్యలుతీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగాఎట్టిపరిస్థితుల్లోనూ లింగ నిర్ధారణ పరీక్షలు జరపకూడదని చట్టాన్ని అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని డి ఎం హెచ్ ఓ స్పష్టం చేశారు. ఇంకానిర్ధారణకోసంప్రయత్నించిన లేదా ప్రోత్సహించిన అట్టివారిపై కూడా చర్యలు తప్పవని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు గర్భవతులకు వైద్య సేవలు అందిస్తూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం ప్రకారం లింగ పరీక్షల నేరమని ఆడపిల్ల అయినా మగపిల్ల అయినా సమానమే అని తెలియజేసే విధంగా వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల భాగస్వామ్యంతో విస్తృతంగా వివిధమాధ్యమాల ద్వారా ప్రచార అవగాహన కార్యక్రమాలు జిల్లాలో విస్తృతంగా చేపట్టినట్లు తెలిపారు. అలాగే జిల్లాలో లింగ నిష్పత్తి కన్నా తక్కువగా ఉన్న అన్ని మండలాల్లో పటిష్టమైన ప్రణాళికలు రూపొందించి వాటన్నింటినీ ప్రతినెల సంబంధితఅధికారుల కు ప్రగతి నివేదికలను తీసుకొని సమీక్షించడం జరుగుతున్నదని సమావేశంలో డి ఎం హెచ్ ఓ తెలిపారు. జిల్లాలో గర్భస్థ పిండలింగ నిర్ధారణను అరికట్టే క్రమంలో ఐసిడిఎస్, మెప్మా, పోలీసు, స్వచ్ఛంద సంస్థల సమన్వయ సహకారాలతో పటిష్ఠ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు కూడా ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవాలని ఆయా కుటుంబసభ్యులు లింగ నిర్ధారణ పరీక్షలు చేపట్టరాదని సూచించారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ వారి ఆదేశం మేరకు గర్భస్థ లింగ నిర్ధారణ చట్టంపై ప్రజలకు ఆకాశవాణి కేంద్రం ద్వారా సందేశాత్మకంగా అవగాహన కల్పించడం జరిగిందని, అలాగే అనంతపురం ప్రధాన కేంద్రంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 08554- 288234 ఫోన్ నెంబర్ ద్వారా ప్రత్యేకంగా ఒక సెల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా వీడియోను రూపొందించి చట్టంపై ప్రచారం కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే గత ఆపరేషన్ వారంలో ఒకటి అలాగే అల్ట్రాసౌండ్ స్కాన్ సెంటర్ల తనిఖీ నివేదికలు సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలలు, కాలేజీలలో విద్యార్థులకు కూడా లింగ నిర్ధారణ చట్టం ఆవశ్యకత గురించిఅవగాహన కార్యక్రమాలుశాఖఆధ్వర్యంలోజరుగుతు న్నట్లుతెలిపారు. ఈసమావేశంలో ప్రోగ్రామ్ అధికారులు డా. యుగంధర్ ,డా అనుపమ డా. నారాయణస్వామి , డా శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ విష్ణుమూర్తి, సర్వజన ఆసుపత్రి చిన్నపిల్లల వైద్యులు డా. రవికుమార్, స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ పద్మశ్రీ,పాథ్యాలజీ నిపుణులు డా .దీప్తి , స్వచ్ఛంద సంస్థ ఆర్.డి. టి ప్రతినిధి డా. దుర్గేశ్ , రెడ్స్ సమస్థా అనిత ,ఐసిడిఎస్ వెంకటేశ్వరి,డెమో త్యాగరాజు,డిప్యూటీహెచ్ఈఓ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

# గ్రామ బూత్ స్థాయి సమావేశం



**అనంతపురం ఆగస్టు 30 నవభూమి:** రాప్తాడు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ బూత్ లెవెల్ స్థాయి సమావేశం. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు జరిగిన ఈ సమావేశాలలో పార్టీ బలోపేతం, బూత్ స్థాయి నిర్మాణం, ప్రజలకు బాబు చేసిన మోసాలు చేరవేయడం వంటి అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి గారు వీడియో కాన్ఫరెన్స్ కాల్ ద్వారా మాట్లాడుతూ ప్రతి బూత్ స్థాయిలో బలమైన నిర్మాణం ఉండేలా బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం తప్పనిసరి అని సూచించారు. బూత్ స్థాయి ఏజెంట్లు పార్టీకి పునాది స్తంభాలు అవుతారని, వారి చురుకైన పాత్ర పార్టీ విజయంలో కీలకమని ఆయన పేర్కొన్నారు. గ్రామస్థాయిలో ప్రస్తుతం పెద్ద ఎత్తున వస్తున్న ఫారం 7 దరఖాస్తులపై బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. నకిలీ ఫారం 7లను అరికట్టడంతోపాటు, పార్టీ కార్యకర్తలు సజాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరాన్ని ఆయన హితవు పలికారు. అదే సమయంలో, మన పార్టీ కీ సంబందించిన తొలగించిన ఓట్లను గుర్తించి వాటిని తిరిగి చేర్చేలా కృషి చేయాలని ఏజెంట్లకు పిలుపునిచ్చారు. ప్రజల ఓటు హక్కు కాపాడడం ప్రతి కార్యకర్త బాధ్యతగా భావించాలని ఆయన గుర్తుచేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేసిన వాస్తవాలను బయటపెట్టడానికి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన "బాబు షూరిటీ మోసం గ్యారంటీ" కార్యక్రమాన్ని గ్రామ గ్రామానికీ తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా చంద్రబాబు తప్పుడు హామీలు, మోసపూరిత విధానాలు ప్రజలకు తెలియజేయడం ద్వారా వారి విశ్వాసాన్ని మరింత బలపరచడం పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. అంతేకాకుండా, రాప్తాడు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శక్తివంతమైన గ్రామ స్థాయి కమిటీ ల నిర్మాణం ద్వారా ప్రజల మధ్యకు చేరుకుని, సమస్యలను పరిష్కరించడంలో పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని ప్రకాష్ రెడ్డి మాట్లాడడం జరిగింది%ొ%ఈ సమావేశంలో సీనియర్ నాయకులు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి మండల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, రాష్ట్ర,జిల్లా నియోజకవర్గ మండల,గ్రామఅనుబంధవిభాగాలు అధ్యక్షులు,పాల్గొన్నారు..

# థ్యాంక్యూ యన్‌డిఏ గవర్నమెంట్ అంటూ పాలాభిషేకం

**బాపట్ల - నవభూమి :** బాపట్ల టి.ఎన్.ఎస్.ఎఫ్ పార్లిమెంట్ అధ్యక్షులు మొవ్వ శరత్ చంద్ర ఆధ్వర్యంలో థ్యాంక్యూ యన్.డి. ఎ గవర్నమెంట్ అంటూ పాలాభిషేకం. మెగా డీఎస్సీ విజయవంతంగా నిర్వహించినందుకు సీఎం చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి టి.ఎన్.ఎస్.ఎఫ్. ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రినారా లోకేష్ లకు కృతజ్ఞతలు గత ప్రభుత్వం రాష్ట్రాన్ని నిరుద్యోగాంధ్ర ప్రదేశ్ గా తయారు చేసింది ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో యువతకు ప్రభుత్వ ఉద్యోగవకాశాలు వచ్చాయి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబు, విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సహకారంతో దిగ్విజయంగా మెగా డీఎస్సీ నిర్వహించి ఉద్యోగావకాశాలు కల్పించారు. రాష్ట్రంలో యువత ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలంటే సీఎం చంద్రబాబుతోనే సాధ్యం నాడు ప్రభుత్వ ఉద్యాగాలు ఇచ్చింది టీడీపీ...నేడు ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తుంది సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఎన్డీయే గవర్నమెంట్ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను నిర్మూలించేందుకు సీఎం చంద్రబాబు ఇతర రాష్ట్రాలు, విదేశాల నుంచి ప్రముఖ కంపెనీలు రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారు. ఐఫోన్ కంపెనీ తమ ఫోన్ విడిభాగాలు కుప్పంలో తయారు చేసేందుకు ముందుకు వచ్చింది. రాష్ట్రాన్ని నిరుద్యోగ రహిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దటమే సీఎం చంద్రబాబు లక్ష్యం వై.ఎస్.జగన్ తన పాదయాత్రంలో 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు వున్నాయని వాటిని భర్తీ చేస్తానని యువతను ఓటు బ్యాంక్ గా వాడుకున్నాడు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తన పాదయాత్రలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తున్నారు..గత ప్రభుత్వం లో అనేక రకాల కంపెనీలు రాష్ట్రం విడిచి పారిపోయాయి. ఎన్డీయే కూటమి ప్రభుత్వం లో పలు కార్పొరేట్ సంస్థలు రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమం లో బాపట్ల పార్లిమెంట్ టి.ఎన్.ఎస్.ఎఫ్ సెక్రెటరీ పరిశ గోపి,పునీత్,తూమాటి రత్నా పాల్,అత్యల కిషోర్, ఎడ్లూరి విశాల్,జైపాల్,బండి వంశీ కృష్ణ ,మానం వంశీ కృష్ణ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎగువ రామాపురం గ్రామంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

### గ్రామంలో వినాయక చవితి పండుగను చూడటానికి ప్రకాశం జిల్లా సరిహద్దు ప్రాంతంలో ఉన్న గ్రామాలు

### నేడు గ్రామంలో వినాయక చవితి నిమజ్జనం





**కాశినాయన ఆగస్టు 30 (నవభూమి):** కలసపాడు మండలం ఎగువ రామాపురం గ్రామంలో ఘనంగా వినాయక చవితి వేడుకలను గ్రామ ప్రజలు జరుపుకుంటున్నారు. కొన్ని వినాయక విగ్రహాల వద్ద కోలాటం నిర్వహించడం జరిగింది. గత నాలుగు రోజులుగా గ్రామ రాసి వినాయక విగ్రహం మొదలు గ్రామములో ఉన్న అన్ని వినాయక విగ్రహాల దగ్గర మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు వినాయక విగ్రహాల వద్ద ఉదయం టిఫిన్ , మధ్యాహ్నం రాత్రి సమయాల్లో అన్నదాన కార్యక్రమము నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు. నేడు గ్రామములో వినాయక చవితి నిమజ్జనం : -నేడు వినాయక చవితి నిమజ్జనం నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు . గ్రామములో సుమారు 10 వరకు వినాయక విగ్రహాలు ఉన్నాయి. ఈ విగ్రహాలు " గ్రామ రాసి " విగ్రహం మొదలు అన్ని విగ్రహాలు వరుస క్రమంలో నిమజ్జనానికి వెళుంటే గ్రామములోనిప్రజలు కుల మత భేదాభిప్రాయ లేకుండా చూడటానికి వస్తుంటారు. కడప జిల్లా సరిహద్దు ప్రాంతంలో ఎగువ రామాపురం ఉండడంతో ప్రకాశం జిల్లా సరిహద్దు ప్రాంతంలో ఉన్న ఆది మూర్తిపల్లె , ఉయ్యాల వాడ , తదితర గ్రామాల ప్రజలు తండాపు తండాలుగా వస్తుంటారు.

## చిల్డ్రన్స్ పార్క్ సింహపురి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం





**నెల్లూరు,ఆగస్టు 30, (నవభూమి):** చిల్డ్రన్స్ పార్క్ సింహపురి కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగ సందర్భంగా ఆగస్టు 27,28,29, 30,31వ తేదీలలో నెల్లూరు నగరంలోని చిల్డ్రన్స్ పార్క్ మెయిన్ రోడ్డులో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి.. ఐదు రోజులపాటు వినాయక చవితి వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నారు. నెల్లూరు నగరంలోని చిల్డ్రన్స్ పార్క్ మెయిన్ రోడ్ లో మొదటిరోజు వినాయక విగ్రహం ఏర్పాటు చేసి.. ప్రత్యేక పూజలు నిర్వహించి.. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిల్డ్రన్స్ పార్క్ సింహపురి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా నెల్లూరు నగరంలోని నెల్లూరు నగరంలోని చిల్డ్రన్స్ పార్క్ మెయిన్ రోడ్డులో వినాయక చవితి వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా ఆగస్టు 27,28,29, 39,31 వ తేదీలలో 5 రోజులపాటు వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. మొదటిరోజు వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి.. ప్రత్యేక పూజ నిర్వహించి.. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. నాలుగవ రోజు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించామని,ఐదవ రోజు ప్రత్యేక వాహనంలో వినాయకుని స్వామిని ఏర్పాటు చేసి.. ప్రత్యేకంగా పూల అలంకరణ చేసి.. మేల తాళాలతో బాణా సంచాల కాలుస్తూ.. అత్యంత వైభవంగా ఊరేగింపు అనంతరం నిమర్జనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. వినాయకుని స్వామి నిమర్జనం కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని.. వినాయకుని స్వామికి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ వినాయక చవితి వేడుకల్లో సహాయ సహకారాలు అందించిన ప్రతిఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిల్డ్రన్స్ పార్క్ సింహపురి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**నెల్లూరు,ఆగస్టు 30,(నవభూమి)::** లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం పథకాన్ని సద్వినియోగం చేసుకొని అనధికార లేఔట్లలో ఉన్న ప్లాట్ లకు అధికారం కల్పించుకోవాలని డిటిసిపి విద్యుల్లత, కమిషనర్ వైఓ నందన్ లు సూచించారు. ఎల్ఆర్ఎస్ పథకం పై నోటీసులు అందుకున్న నేతాజీ నగర్ కు చెందిన మాలపాటి మాధవి, బి.వి నగర్ కు చెందిన గ్రంధి చంద్రశేఖర్ లకు బిల్డింగ్ పర్మిట్ ఆర్డర్ కాపీలను డిటిసిపి, కమిషనర్లు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా అనుమతులు పొందిన భవనాల యజమానులు డిటిసిపి, కమిషనర్లకు కృతజ్ఞతలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నెల్లూరు నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులు లేని లే అవుట్లలోని తమ ప్లాట్లకు ఎల్.ఆర్.ఎస్ పథకం ద్వారా ప్రభుత్వానికి అపరాధ రుసుమును చెల్లించి అధికారిక యాజమాన్యాన్ని పొందామని తెలియజేశారు. నూతన భవన యాజమాన్య హక్కుతో బ్యాంకుల ద్వారా రుణాలు, రిజిస్ట్రేషన్ తదితర అవకాశాలను పొందామని వారు తెలిపారు. ఎల్ఆర్ఎస్ పథకం ద్వారా తమలాంటి మరి ఎంతోమంది భవన యాజమాన్యం హక్కులను పొందగలిగే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.



